కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 16 అక్టోబర్ 2025


## రైతులకు నాణ్యమైన సెనగ విత్తనాలను పంపిణీ చేయాలి

**పులివెందుల ,అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



రైతుల సమస్యలు వివరిస్తున్న దృశ్యం

రైతులకి నాణ్యమైన సెనగ విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ మనాజిర్ జీలానీ సమూన్ ను పులివెందుల టిడిపి సీనియర్ నాయకులు మద్దూరు వెంకటరామిరెడ్డి కోరారు. బుధవారం మద్దూరి వెంకట్రామిరెడ్డి వ్యవసాయ శాఖ కమిషనర్ ను కలసి పులివెందుల నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల రైతులకు సంబంధించిన సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా, ఈ మండలాల్లోని రైతులకు సెనగ (బేన్‌గ్రామ్) విత్తనాలను సకాలంలో, నాణ్యతతో కూడిన వాటిని సరఫరా చేయాలని కోరారు అనంతరం కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాల పంపిణీ పూర్తి చేయాలని, సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.సెనగ సాగును ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని, అందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం నియోజక వర్గంలోని రైతుల సమస్యను పరిశీలించి, సెనగ విత్తనాలను సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందేలా చూస్తామని తెలియజేశారు.

## సూపర్ జీఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



**రాయచోటి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

జీఎస్టీ 2.0 సంస్కరణల లబ్ధిని ప్రజలకు విస్తృతంగా తెలియజేయడం కోసం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఒక నెలపాటు సమగ్ర అవగాహన కార్యక్రమంలో భాగంగా, నాల్గవ వారపు కార్యక్రమం వికాస్ విశ్వాస్ – నమ్మకమైన అభివృద్ధి" పేరుతో అన్నమయ్య జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలలో జిల్లా యంత్రాంగం అవగాహనా కార్యక్రమాలును పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయచోటిలోని బంగ్లా సర్కిల్, పర్యాటక ప్రాంతాలైన హార్సిలీ హిల్స్, నందలూరు సోమనాద్ స్వామి వారి ఆలయం, పింఛా జలాశయం దగ్గర, జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు, ధరల తగ్గింపు మరియు వినియోగదారులకు కలిగే ఆదా గురించి ప్రజలకు అర్థం అయ్యే లా ఫ్లాష్ మాబ్స్, ర్యాలీలు నిర్వహించడం మరియు Before and After GST ధరల పోలిక తెలియజేసే పట్టికలను ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రచార కార్యక్రమాలు మరియు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేసి తగ్గిన ధరల గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని జీఎస్టీ 2.0 సంస్కరణల లో భాగంగా ప్రతి రంగం లో తగ్గిన ధరలను జిల్లా లోని ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని టూరిజం శాఖ అధికారి నాగ భూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీటి ఓ మధుసూధరెడ్డి gst అధికారి హేమవతి టూరిజం అధికారి నాగ భూషణం deo సుబ్రమణ్యం డైట్ ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి లీడ్బ్యాంక్ జీఎం డ్వామా పీడీ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై పరిశోధనలతో రైతులకు లాభం

**ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయం... జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్**



బొప్పాయి పండ్లను పరిశీలిస్తున్న దృశ్యం



మొక్కలు నాటుతున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ పిలిఫ్ అకెర్మాన్



పరిశీలిస్తున్న జెర్మన అంబాసిడర్

**పులివెందుల ,అక్టోబర్ 15, ప్రభాత వార్త :**

ప్రకృతి వ్యవసాయంలో జరుగుతున్న పరిశోధనలతో రైతులకు లాభం కలుగుతుందని, ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభి నందనీయమని జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్ అన్నారు. బుధవారం పులివెందుల పట్టణ శివారు లో గల ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ ను జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్ సందర్శించారు. వీరితో పాటు బెంగుళూరు కాన్సుల్ జనరల్ అమిత దేశాయ్, కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు నుంచి నాచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్‌లు అకాడమీని సందర్శించారు.ఈ సందర్భంగా జర్మన్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని రైతులతో పాటు మరియు దేశంలోని మిగతా ప్రాంతాల వారికి కూడా, కృత్రిమ ఎరువులు మరియు పురుగు మందులను నివారించి ఆదాయాన్ని మరియు నేల ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో నేర్పడానికి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధి చేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయంలో పురోగతిని చూశానని, రైతులతో మాట్లాడటం వల్ల ప్రకృతి వ్యవసాయం అద్భుతమైన పురోగతి సాధించిందని అర్థం అవుతుందన్నారు. ఈ విధానం గ్రామీణ సమాజం లోని రైతులకు,చిన్న కమతాలు ఉన్నవారికి కూడా,బలమైన ప్రభావాన్ని చూపుతోందని,రైతు ఉత్పత్తి, శ్రేయస్సుతో పాటు ఆదాయా న్ని పెంచుకోగలరని చెప్పారు.ఇండోజర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ చాలా ఆసక్తికరమైన ప్రాజెక్ట్ అని వ్యవసాయ నిపుణులు మరియు విశ్వవిద్యాలయ ఇంజనీర్లతో కలిసి ప్రకృతివ్యవసాయ పద్ధతులను మెరుగు పరచ వచ్చునని తెలిపారు. ఈ రోజుల్లో రైతులు చాలా కృత్రిమ ఎరువులను ఉపయోగిస్తున్నారని, చిన్న కమతాలు ఉన్న రైతులు మరీ ఎక్కువగా పురుగు మందులను వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా, పెట్టుబడి చాలా తక్కువగా ఉంటుందని మరియు పంట దిగుబడి ఫలితం చాలా మెరుగ్గా ఉంటుందన్నారు. జర్మనీ ప్రభుత్వం రాష్ట్రంలో సహాయం చేస్తుండటం నాకు చాలా గర్వంగా ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతిని మరింత అభివృద్ధి చేస్తుందని,ఇది రైతుల జీవితాలకు చాలా లాభదాయకం అని భావిస్తున్నట్లు తెలిపారు . అకాడమీలో జరుగుతున్న కార్యక్రమాలు చాలా సంతృప్తి నిచ్చాయని,రైతు శాస్త్రవేత్త లలో మహిళలు కూడా ఉండటం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్మన్ కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు అందిస్తున్న సహకారం ఎన్నో ఫలాలను అందిస్తున్నాయని ప్రశంసించారు. ప్రస్తుత తరుణంలో మీ సహకారం మరింత అవశ్యం అని జర్మన్ బృందానికి గుర్తుచేశారు.

### సంప్రదాయ పద్ధతిలో పంటలు పండించాలి : కలెక్టర్

కడప జిల్లా లో హార్టికల్చర్ పంటలు బాగా విస్తృతంగా పండిస్తున్నారనన్నారనీ కెమికల్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కాకుండా సంప్రదాయ విధానం తోటి ఆవు పేడ,ఆవు మూత్రంతో చేసినటు వంటి ఎరువులతో, కషాయాలతో, నాచురల్ ఇన్ ఇన్పుట్స్ తో పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టారనన్నారు. దీనికి జర్మన్ ప్రభుత్వం ఫండింగ్ ఏర్పాటు చేశారని. కావున ఈ వ్యవస్థను చూడడానికి జర్మన్ బృందం వచ్చారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో జరుగుతు న్నటువంటి పరిశోధనలు రైతాంగానికి లాభం చేకూరుతుందనన్నారు.అదే విధంగా రైతులు సాయం తీసుకుంటూ నాలుగు సంవత్సరాలు పాటు ట్రైనింగ్ అవుతారని, అలాగే మెంటార్స్ ట్రైనింగ్ అవుతారని, వాళ్లందరి తోటి ఇంటరాక్ట్ అవ్వడా నికి, అలాగే నాచురల్ ఫార్మింగ్ ను ప్రతి పొలంలోకి తీసుకు రావడానికి కృషిచేస్తోంది అన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం ను పెంచుటకు జర్మన్ ప్రభుత్వం అందిస్తున్న సాయం గొప్పదనన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ అంబా సిడర్, బృందం వారిని, ప్రత్యేక కార్యదర్శి సన్మానించారు. ఈ కార్యక్రమం లో అకాడమీ ఏ ఓ శివారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, ఎపిసిఎ న్ఎఫ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### హెచ్‌ఎన్‌ఎస్ కాలువ పునరుద్ధరణ

# పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**మదనపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త**

హెచ్ఎన్ ఎస్ కాలువ పునరుద్ధ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం బి.కొత్తకోట మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని 110 వ కిలోమీటర్ దగ్గర ఉన్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ పుంగనూరు బ్రాంచ్ కాలువను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువ ఈరోజు మధ్యాహ్నం తెగిపోయిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్.ఎన్.ఎస్.ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లతో కలిసి కాలువ దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి, నీటి ప్రవాహం ఎటు వెళ్తుందో వివరాలు అడిగారు. ఇంజినీర్లు సమాధానమిస్తూ కాలువ నుండి సమీపంలోని చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, సమీప చెరువులకు నీటిని సురక్షితంగా మళ్లించే ఏర్పాట్లు చేయాలని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. హంద్రీనీవా కాలవ సమీప గ్రామాలలోని జెసిబి ట్రాక్టర్ ఓనర్ లను వీఆర్వో, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచు, కొంతమంది కూలీలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి అత్యవసర పరిస్థితులలో ఏ వేళలో అయినా వచ్చేందుకు సిద్ధంగా ఉండే విధంగా తరచుగా సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంకా ఏదైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసి ఇలాంటి పంట ప్రాణానిష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కాలువకు గండి పడినప్పుడు తాము ఇబ్బందులు పడుతున్నామని త్వరగా బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను గుండ్లపల్లి ప్రజలు కోరగా దీనికి సంబంధించి ప్రపోజల్ ఉన్నదని త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

# వాతావరణ మార్పులకు రైతులు సన్నద్ధం కావాలి

**రాయచోటి, అక్టోబర్ 15: ప్రభాత వార్త**

వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు పైలెట్ ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి చిన్నమండెం మండలాలు ఎంపిక కావడం సంతోషకరమని, రైతులు వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రభావాలకు సన్నద్ధంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులు మరియు రైతులకు సూచించారు.బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం రెండు రోజుల జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఉపాధి మార్గాల కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇండియాలో ఒరిస్సా తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రోగ్రామ్ గా ఎంపిక కావడం అందులో రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా లోని వెనుకబడిన మండలాలుగా ఉన్న లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం ఎంపిక కావడం ఆనందించ దగ్గ విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ అన్యూహ మార్పులు రావటం పెద్ద సమస్యగా మారిందని వర్షాలు పడే కాలంలో వర్షాలు తక్కువగా ఉండడం పంటలు పండే సమయంలో వర్షాలు రాకుండా ఆగిపోవడం అలాగే పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నష్టాలు జరగడం జరుగుతున్నదని ఇలా వ్యవసాయ రంగం సైకిల్ పూర్తిగా దెబ్బతినడం జరుగుతున్నదని అన్నారు.అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సమయం లోని అనుభవాన్ని ప్రస్తావిస్తూ, అకస్మాత్తుగా మారే వర్షపాతం వల్ల ఏ విధంగా పంటలు దెబ్బతింటాయో ప్రత్యక్షంగా చూశాను. అందుకే ఇలాంటి ప్రాజెక్టులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి," అని పేర్కొన్నారు.రైతులకు వాతావరణ మార్పుల గురించి అవగాహన కల్పించి వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ తిదీతిశిగి4ళి ప్రాజెక్ట్ కింద లక్కిరెడ్డిపల్లి మరియు చిన్నమండెం మండలాలను ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఆ మండలాలో రైతుల జీవనాధార కార్యకలాపాలు, పంట పద్ధతులు, వాతావరణ పరిస్థితులు మొదలైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.రైతులు, అధికారులు కలిసి ఒక సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి, ఈ ప్రాజెక్ట్ ద్వారా గరిష్ట ప్రయోజనం పొందేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా, మండల,గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికీ అప్పుడు సమాచారాన్ని పంచుకొని ఏ విధంగా ఒక మంచి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి ఈ ప్రోగ్రాం నుంచి మన రైతులందరూ ఏ విధంగా పొందగలుగుతారో అది యాక్షన్ ప్లాన్ తయారు చేసి ముందుకు వెళ్ళాలని ఈ ప్రోగ్రాం ఎక్కువ శాతం లబ్ధి చేసుకూర్చే విధానంగా పని చేయాలని సూచించారు. జాతీయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలాజీ త్రిపాటి మాట్లాడుతూ.. ఈ పథకం మన



దేశంలో మూడు రాష్ట్రాలలో అమలు అవుతున్నదని ఆంధ్రప్రదేశ్ నందు అన్నమయ్య జిల్లా లోని చిన్నమండెం మరియు లక్కిరెడ్డిపల్లి మండలాలు 20 గ్రాములలో యందు రైతుల జీవన విధానం మార్పులకు దోహదమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి జి. శివ నారాయణ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా నందు వర్షా బావ పరిస్థితుల వలన రైతాంగం వరుస కరువులను చవిచూడాల్సిన పరిస్థితి వస్తుందని వీటిని ప్రత్యామ్నాయంగా ఈ యొక్క పథకం ద్వారా గ్రామస్థాయిలోని చిన్న సన్న కారు రైతులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ వ్యవసాయ రైతు సాధికార సంస్థ ప్రతినిధి సౌమ్య గారు మాట్లాడుతూ ఈ పథకం నిర్వహించడానికి జిల్లా పకృతి వ్యవసాయ విభాగం నొడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని దీని ద్వారా ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుతూ రైతుల జీవన విధానాలను మార్పు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి బి. వెంకట మోహన్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, జిల్లా పశుసంవర్ధక, పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి,జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారి సుస్మిత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్ రెడ్డి, అటవీ శాఖ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఎన్జీవోస్, మరియు ఎఫ్ పిఒ, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల వాడకం ఎంతైనా అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

మండలంలోని మిట్టపల్లి గ్రామం నందు కెవికె, కలికిరి వారి ఆధ్వంలో జీవన ఎరువుల వాడకం పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యమైన జీవన ఎరువులైన అజోల్లా, రైజోబియం, అజటోబాక్టర్, ఫాస్ఫేట్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం విడుదల బ్యాక్టీరియా మొదలగు వాటిని వరి, అపరాలు, వేరుసెనగ మొదలగు పంటలలో తగిన సమయంలో సిఫారసు చేసిన పద్ధతులలో ఉపయోగించి తక్కువ పంట వ్యయంతో కాలుష్య రహిత దిగుబడులను అందుకోవాలని కె.వి.కె, కలికిరి సమన్వయకర్త డాక్టర్ కె.మంజుల పిలుపునిచ్చారు. ఉదాహరణకు అజోల్లా అనే నారు పీచు మొక్క పంటకు నత్రజనిని అందిస్తుంది. రైజోబియం కూడా నత్రజనిని అందజేస్తుంది. ఈ జీవన ఎరువులు వాతావరణంలోని నేలలోని పోషకాలను మొక్కకు అందేటట్టు చేస్తాయి. ఇవి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి మరియు కెవికె,కలికిరి నందు అందుబాటులో ఉన్నాయి. ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల నుంచి కొనుగోలు చేయాలని తెలిపారు. పీలేరు, వ్యవసాయాధికారి రమాదేవి మాట్లాడుతూ రైతులు వరి, వేరుశనగ మరియు ఇతర పంటలలో జీవన ఎరువులు వాడి రసాయన ఎరువుల తగ్గించి నేల సారాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త శ్రీ సోమ శేఖర్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయాదికారి రాధిక మరియు రైతులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులపై సమీక్ష

**కలికిరి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు అభివృద్ధి పనులపై పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిచే అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.


## ఆడబిడ్డను కాపాడుకుందాం..

**పెండ్లిమర్రి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవ్ ది గర్ల్ చైల్డ్ అనే నినాదంతో ఆడబిడ్డను కాపాడుకుందాం, చదివించుకుందాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ అధికారి శ్రీదేవి అవగాహనను పెండ్లిమర్రి జడ్పీ స్కూలు నందు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడ, మగ ఇద్దరూ సమానమని అలాంటిది ఆడపిల్లను నిర్లక్ష్యం చేసి చంపుకుంటూ వెళ్తే సమాజం అమ్మలేని అనాథ అవుతుందన్నారు. ఆడపిల్లలకు సరైన ఆరోగ్యం, చదువు, అవకాశం కల్పించిన ఆడబిడ్డ కకూడా అన్నింటిలో మంచిగా రాణిస్తుందన్నారు. కడుపులో ఉండేది ఆడనా, మగ అని అడగడం, చెప్పడం నేరమని వీటికి జరిమానా, జైలు శిక్ష ఉన్నాయన్నారు. అలాగే ఆడపిల్లల కోసం ఉన్న చట్టాలు ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఇతర అధ్యాపకులు, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**దువ్వూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**




విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. బుధవారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వారు మాట్లాడుతూ ఈనెల 17న విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సబ్ స్టేషన్ ల వద్ద ధర్నాలు, నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసుకొని జీతాలు చెల్లించాలన్నారు. అలాగే గ్రేడ్2 యూనియన్లకు క్రమబద్ధీకరణ చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేసే ఉద్యోగుల పెండింగ్ డిఏలను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీన విజయవాడలో చర్చలు జరుగుతున్నాయని వాటిపై ఒత్తిడి పెంచేందుకు సబ్ స్టేషన్ ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ నాయిబ్ రసూల్, రామసుబ్బయ్య, శీలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో ఏపీకి మహర్దశ

**కలికిరి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**



ఏపీకి గూగుల్ రాకతో ఎంతో సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర జంగం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. 12 నెలల పాటు నిరంతర కృషి ఫలితంగా రూ.1.33 లక్షల కోట్లు పెట్టుబడులు, 2లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే గూగుల్ క్లౌడ్ సంస్థ ఏపీలోకి రావడమే ఆ కృషి ఫలితమన్నారు. ఇది కేవలం ఐటీ రంగానికే కాక వ్యవసాయం, వైద్య, విద్య రంగాల అభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు. అంతే కాకుండా గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయడమే ఏఐ హబ్, సబ్ సీ కేబుల్ నెట్‌వర్క్, డేటా సెంటర్ ద్వారా ఏపీ అంతర్జాతీయ కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని వాయన తెలిపారు.

## వైజాగ్‌కు గూగుల్ ఏఐ రాకతో రాష్ట్రానికి మహర్దశ

**చంద్రబాబు,లోకేష్ పై నమ్మకంతోనే ప్రాజెక్ట్**

**రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట,అక్టోబర్15 ప్రభాతవార్త**



పాలాభిషేకం చేస్తున్న జగన్మోహన్ రాజు

ఆంధ్ర రాష్ట్రానికి గూగుల్ ఎ ఐ రాకతో అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందని ,నాడు తండ్రి హైదరాబాద్కు మైక్రో సాఫ్ట్ తీసుకొస్తే,నేడు నారా లోకేష్ వైజాగ్ కు గూగుల్ తీసుకొచ్చి రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తు అందిస్తున్నారని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.రాజంపేట టిడిపి కార్యాలయంలో బుధవారం నారా లోకేష్ చిత్రపటానికి జగన్మోహన్ రాజు పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐ ప్రాజెక్టుతో రాష్ట్రం ఊపు రేఖలే మారిపోతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేష్ పై నమ్మకంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు విశాఖ కు వచ్చిందన్నారు.లక్షల కోట్ల ఆదాయం తో పాటు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు.త్వరలో విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా నిలవనుందన్నారు.ఫలితంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు పోవాల్సిన అవసరమే ఉండదన్నారు. వైజాగ్‌సాంకేతిక పరిజ్ఞానానికి అడ్డా గా మారనుందన్నారు. గూగుల్ ప్రాజెక్ట్ రాకతో ఆంధ్ర రాష్ట్రానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందన్నారు.విశాఖలో డిజిటల్ కంప్యూటర్లకు అతి ముఖ్యమైన బ్రెయిన్ తయారీ జరుగుతుందన్నారు.డిజిటల్ యుగంలో ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రం ఆయువు పట్టు కాబోతుందన్నారు.భారత దేశం లో విశాఖ పై అందరి చూపు ఉండేలా అభివృద్ధి జరుగుతుందన్నారు.గూగుల్ రాకతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు.విశాఖ పారిశ్రామిక నగరమే కాకుండా, నాలెడ్జ్ హబ్ గా రూపాంతరం చెంద పోతుందన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా వెళ్ళే శక్తి ,సామర్థం కూటమి ప్రభుత్వానికి ఉందని తెలిపారు.అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ అష్ట కష్టాలు పడుతోందని విమర్శించారు. రాబోయే కాలంలో ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అసూయపడేలా అభివృద్ధి ఉంటుందన్నారు. తమది పనిచేసే ప్రభుత్వం, పనికిమాలి రాజకీయాలను పట్టించుకోమనీ స్పష్టం చేశారు.

# ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరియు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

పీలేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త:

నియోజకవర్గం కలికిరి మండలం శ్రీనివాస కళాశాలలో వైయస్సార్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరియు ఏపీజే అబ్దుల్ కలామ్ 94 వ జయంతి జరిగింది .మలతోటి నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగింది కావున ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతమైన రామేశ్వరం లో 1931, అక్టోబర్ 15న జన్మించారు ఈయన చిన్నతనము నుంచి కష్టపడుతూ పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగారు. ఏ. పీ. జే అబ్దుల్ కలాం మన దేశ యువతకు ఇచ్చిన సందేశం 1.కలలు కనండి..వాటిని సాకారం చేసుకోండి. 2.కష్టాలు నిన్ను నాశనం చేసేకి రాలేదు..నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నువ్వు నిరూపించుకునేందుకు వచ్చాయి..కష్టాలకు కూడా తెలియాలి..నిన్ను సాధించడం కష్టమని...కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఏంటో తెలుస్తుందని ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, పేదరికంను తన పట్టుదల, దీక్షతో జయించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం. వీధి దీపాల కింద చదువుకుంటూ, తాను చిన్నతనంలో కన్న కలలను సాకారం చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శనికుడు. ఉన్నత చదువులతో ఇంజనీర్, శాస్త్రవేత్తగా, భారతదేశం గర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ రక్షణ వ్యవస్థకు ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఊతంగా అందించి, మిస్సైల్ మ్యాన్గా అందుకున్న గొప్ప వ్యక్తి. కీర్తిని ప్రపంచ దేశాల సరసన అణ్వస్త్రదేశంగా భారత్ను నిలబెట్టి, ఎటువంటి అంతర్జాతీయ శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గం అని చాటిచెప్పడంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిది. ఆయన దేశానికి అందించిన సేవలకు రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవి ఆయనను అలంకరించింది. రాష్ట్రపతిగా ఆయన దేశంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రపతిగా పదవీకాలం పూర్తి అయిన తరువాత ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేశారు. క్రమశిక్షణ, దేశభక్తి, విజయాన్ని సాధించాలనే సంకల్పాన్ని యువతలో పెంపొందించేందుకు ఆయన చేసిన రచనలు కూడా స్ఫూర్తిదాయకం.. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస కళాశాల అధ్యాపకులు ఖదీర్, రవికుమార్ , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## సంతకాల సేకరణ పార్టీ దృష్టికి తీసుకెళ్తా

ప్రొద్దుటూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



నియోజకవర్గంలో కొన్ని రోజులుగా ఓటు చోరీ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఓటు చోరీ అరికట్టాలి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలకు వివరించి స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుని వారితో తీసుకున్న సంతకాల సేకరణ పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధినేతలు రాహుల్ గాంధీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపుమేరకు ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓటు దొంగ గద్య దిగు అనే అవగాహన కార్యక్రమం విజయవంతమైనట్లు తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై సంతకాలు సేకరించి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ద్వారా ఏపీసీసీకి పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నేర్చుకో వర్గంలో 12,345 మంది ప్రజలతో సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకునే క్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలు నేరుగా తనకు తెలియజేయడం తో ఆ సమస్యలన్నీ పార్టీ ఉన్నత స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు భగత్ సింగ్ కలలు కన్నా సమానత్వం న్యాయం స్వేచ్ఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన పేర్కొన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణ దేశ రక్షణ అనే నినాదంతో సాగిన అవగాహన యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## త్రాగునీటి పైపు లైన్‌కు సర్వే



వేంపల్లె: అక్టోబర్ 15 (ప్రభాత వార్త):

వేంపల్లెలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించేందుకు కొత్త పైపు లైన్ వేసేందుకు ఆర్ డబ్యు ఎస్ అధికారులు సర్వే చేశారు. బుధవారం పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, ఆర్ డబ్యుఎస్ డిఇ సాలన్, మెగా కంపెనీ ప్రతినిధులతో కలిసి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సర్వే చేపట్టారు. అలాగే తాగునీటి పైపు లైన్ విషయంపై అధికారులతో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి చర్చించారు. ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా పైపు లైన్ వేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు వేయాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలు ముందు వేంపల్లె గ్రామ ప్రజలకు తాగునీటిని అందించేందుకు పైపు లైన్ వేయడం జరిగిందని అ పైపు లైన్ రోడ్డు మధ్యలో వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రోడ్డు మధ్యలో వెళ్లే పైపు లైన్ కు ప్రయత్నయంగా కొత్త పైపు లైన్ వేయాలని రామమునిరెడ్డి అధికారులను కోరారు. మెగా కంపెనీ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి వేసేందుకు కొత్త పైపు లైన్ వేసేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది కూడ సహకరించాలని డిఇ సాలన్ చెప్పారు. రోడ్డుకు రెండు వైపులా కూడ పైపు లైన్ వేస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అ విధంగా ప్రణాళికలు చేస్తామని డిఇ మండల కన్వీనర్ కు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరలో ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, ఆర్ డబ్యుఎస్ ఎఇ దివ్వే, పంచాయతీ ఫిట్టర్ శివయ్య, పంచాయతీ సిబ్బంది, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి



నిరసన తెలుపుతున్న దృశ్యం

పీలేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త:

పీలేరు లోని అంబేద్కర్ కూడలి వద్ద ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అభ్యుదయ పాఠశాలలో జరిగిన విషాద ఘటనలో విద్యార్థి సాయి కిరణ్ ప్రాణాలు కోల్పోవడానికి పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న పాఠశాలలు లాభాపేక్షతో నడుస్తున్నాయి. చిన్నారి ప్రాణాలు కోల్పోయినా యాజమాన్యం తీరుతెన్నులు మారడం లేదు. అభ్యుదయ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలి అని అన్నారు.అదేవిధంగా ఆయన విద్యాశాఖను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విధుల్లో నిరక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత విద్యాశాఖ అధికారులపై కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వ స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థను బలపరచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్, విద్యార్థి నాయకులు లోకేశ్, ఇమ్రాన్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంకు అభినందనలు..

వేంపల్లి: అక్టోబర్ 15 (ప్రభాత వార్త):



రాష్ట్రం లో సూపర్ జి ఎస్ టీ సూపర్ సేవింగ్స్ సూపర్ హిట్ అయిందని ఆర్థిక రాజధాని విశాఖపట్నం కు గూగుల్ డేటా సెంటర్ రావడం అభినందనీయమని ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం కు అభినందనలు తెలుపు తున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పీ వి ఎస్ వి ప్రసాదరావు సూగురు రఘునాథ రావు లు ఒక ప్రకటన లో తెలిపారు.జి ఎస్ టి నాలుగు స్లాబులు వున్నప్పుడు చాలా వస్తువులపై ధరలు అధికం గా ఉండేవని పేద మధ్యతరగతి కుటుంబీకుల ఆర్థిక పరిస్థితి చాలక చాలా వాటిని కొనుగోలు చేయలేక పోతున్నారని నేడు రెండు స్లాబులు ఉండటం తో ధరలు తగ్గడం తో ప్రజల కొనుగోలు శక్తీ పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఐ టీ కంపెనీ లు ఎక్కవగా రావడం ప్రభుత్వం పని తీరుకు నిదర్శనం ని చంద్రబాబు నాయకత్వం పై నమ్మకం తో నే కంపెనీ లు వస్తున్నాయని ఉద్యోగ ఆవకాశలు కూడా ఎక్కువగా వస్తాయని అన్నారు.

## ధర్నా విజయవంతం చేయండి

పీలేరు అక్టోబర్ 15, ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ మండల కేంద్రాల్లో నిర్వహించే నిరసన ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.ఆర్ గవాయ్ పై దేశ అత్యున్నత న్యాయస్థానంలోనే లాయర్ ప్రశాంత్ కిషోర్ కాళ్ల సూ తో ప్రత్యక్ష దాడి చేయటాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి వినతిపత్రం ఇవ్వాలని ఆదేశించడంతో ఈనెల 17 వ తేదీన అన్నమయ్య జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, పీలేరు నియోజకవర్గంలోని పీలేరు కె.వి పల్లి కలకడ గుర్రంకొండ వాల్మీకిపురం కలికిరి మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమానికి ఆయా మండలాల పరిధిలోని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి విహెచ్ పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో సమానత్వం మాటలకే పరిమితమై వివక్షత ఏ దిశనైనా రూపాంతరం చెందుతుందని. అది స్థాయిని బట్టి వివిధ రూపాల్లో ఎదుర్కోవాల్సి వస్తుందని పీడిత వర్గాలు మర్చిపోరాదని గుర్తు చేశారు.

## అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేసేలా రైతులకు అవగాహన పెంచండి


కడప,అక్టోబర్ 15 ప్రభాతవార్త

అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేసేలా రైతులకు అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..బుధవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో భూమాత రక్షణ కమిటీ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ అధ్యక్షతన జడ్పీ సీఈఓ కో చైర్మన్ గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్ గా, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా సహకార శాఖ అధికారి కెవికె శాస్త్రవేత్త మరియు ఎరువుల కంపెనీలప్రతినిధులు సభ్యులుగా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు భూమాత రక్షణ కమిటీ లో ఈ అంశాన్ని చేర్చి ప్రకృతి సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు.. ఐదు గురు ప్రోత్సాహక రైతులను ఈ కమిటీలకు సభ్యులుగా తీసుకోవాలన్నారు.. డివిజన్ మరియు గ్రామస్థాయి కమిటీలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించేలా భూమాత రక్షణకు తీసుకోవలసిన చర్యలు పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు కమిటీల ఏర్పాటు తక్షణం జరగాలన్నారు.జిల్లాలోని 100 గ్రామాలలో ఎక్కడ రసాయన ఎరువుల వినియోగం అధికంగా ఉండే గ్రామాలను గుర్తించి ఆ రైతులకు అవసరమైన సలహాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను సూచించి అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు..ఎరువుల కంపెనీల ప్రతినిధులు మరియు డీలర్లు అధిక ధరలకు ఎరువుల ను అమ్మరాదని, ఎమ్మార్పీ ధరలకే ఎరువుల పంపిణీ చేసి రైతులకు ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు.. డివిజన్ మరియు గ్రామస్థాయిలో వీలైనంత త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకొని అందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కెవికె శాస్త్రవేత్తలు పంటల వారీగా ఎరువుల మోతాదును సూచించి రైతులతో అమలు చేసే విధంగా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమైన భూమాత రక్షణకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో సంబంధిత శాఖలు అన్ని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్, జడ్పీ సీఈవో ఓబులమ్మ ఇతర సంబంధిత కమిటీ సభ్యులు అయిన అధికారులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీ క్లినిక్‌ల తనిఖీ

దువ్వూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో ఆర్ఎంపీ క్లినిక్ లను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్ బుధవారం తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తనిఖీలలో మండల కేంద్రమైన దువ్వూరులో 6 ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేసి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. నోటీసుల మేరకు వారి వద్ద నుండి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదని పేర్కొన్నారు. అలాగే సీజ్ చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రాలు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించామని అయితే తాము సీజ్ చేసిన కేంద్రాలు పనిచేయడం లేదన్నారు. ఎవరైనా నిబంధనలకు అతిక్రమించి క్లినిక్ లను తెరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు రహస్యంగా వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిని గుర్తించి పోలీస్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమతి తీసుకొని వైద్య సేవలు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరులోని ఆర్ఎంపీ వైద్యులు అలాగే వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

రాయచోటి అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర సిఎం, ఆయన కుమారుడు నారా లోకేష్‌లు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు. బుధవారం అయన స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమెరికా నుండి మైక్రోసాఫ్ట్ కంపెనీని హైదరాబాదుకు తీసుకురాగా,నేడు ఆయన కుమారుడు నారా లోకేష్ బాబు అమెరికా నుండి గూగుల్ కంపెనీని విశాఖపట్నం తీసుకొచ్చి సువర్ణాక్షరాలతో లిఖించిన చరిత్రను మళ్లీ తిరిగి రాశారన్నారు. ఏపీ ప్రభుత్వం గూగుల్ తో చేసుకున్న ఎంఒయు ఒక చరిత్రాత్మకమని,గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యక్రమాలు ఆరంభిస్తే భారత దేశంలో ఏఐ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందుతుందని తెలిపారు.

## విద్యాసాగర్‌ను సన్మానించిన టీడీపీ నేతలు



బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండలంలో డి.అగ్రహారం గ్రామంలోని ఆర్.సి.యం సంస్థకు నూతన పాస్టర్‌గా ఎన్నికైన విద్యాసాగర్‌ను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. బి.మఠం టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి,మండల యువనేత కానాల మల్లికార్జున రెడ్డి కలిసి పాస్టర్‌కు శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవుని సేవ చేయడం గొప్ప పుణ్యమన్నారు.ప్రజల ఆశీస్సులతో బాధ్యతలు స్వీకరించిన విద్యాసాగర్ పాస్టర్ సమాజంలో ఐక్యత,అభివృద్ధి కోసం కృషి చేయాలని మా ఆకాంక్షన్నారు.టీడీపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుధాకర్,నాగయ్య, మస్తాన్,పెరుగు వీరయ్య, రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, గంగన్న, దాసు, కర్రె ఓబయ్య, భాస్కర్, గొల్లపల్లె ఓబయ్య,తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటీకరణతో పేద ప్రజలకు వైద్యం దూరం

### మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి



దువ్వూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే పేద ప్రజలకు వైద్యం దూరం అవుతుందని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరులో ప్రైవేట్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 201924 మధ్యలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం మెడికల్ కాలేజీలను స్థాపించిందని వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందన్నారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో ఉండదన్నారు. పేద ప్రజలకు వైద్యం అందకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుచరులకు అప్పగించేందుకే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని, ఉచిత వైద్య సేవలు దూరం అవుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అంటూ ప్రచారం చేసుకుంటుందని ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని అలాగే అభివృద్ధి కూడా కనబడలేదని విమర్శించారు. ఇంతవరకు గ్యాస్ డబ్బులు కూడా వినియోగదారులకు పడడం లేదన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేదని విమర్శించారు. అనంతరం పార్టీ కార్యకర్తలచే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మారుపేరు శుభ్రత..



వేంపల్లె అక్టోబర్:15:(ప్రభాత వార్త)

రెండు చేతుల శుభ్రత ఆరోగ్యానికి చిహ్నం అని తాళ్లపల్లి పిహెచ్సి డిహెచ్ఇఓ షఫిఉన్నిషా వెల్లడించారు. బుధవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకు రెండు చేతులను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల 50 శాతం వ్యాధులు నివారించవచ్చని సూచించారు. భోజనం ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత సబ్బుతో శుభ్రపరచు కోవాలన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవ చేసే ముందు, తరువాత శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ జయప్రద, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

వేంపల్లె అక్టోబర్ 15:(ప్రభాత వార్త)

స్థానిక పట్టణంలో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15 వ తేదీన జన్మించారని తెలిపారు. భారత దేశ 11వ రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారని అన్నారు. 2002 నుంచి 2007 వరకు రాష్ట్రపతిగా పనిచేసి భారత దేశక్షిపణి, అన్వాయుధాన్ని అభివృద్ధిలో నడిపించేందుకు ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. దేశ శాస్త్ర వేత్త, రాజకీయ వేత్తగా ఉన్న అబ్దుల్ కలాం 2015 జులై 27 న షిల్లాంగ్ లో మరణించాడని తెలియజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న ఆయన పేరుతో ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, గోవర్ధన్, రామ లక్ష్మమ్మ, ఆంజనేయులు నాయక్, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలి



పులివెందుల, అక్టోబర్ 15 ప్రభాత వార్త :

వైకాపాకి చెందిన ప్రతి కార్యకర్త సైనికునీలా పనిచేయాలని కూటమి ప్రభుత్వ వైఫల్యాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సూచించారు. బుధవారం వైకాపా జగన్ క్యాంప్ కార్యాల యం నందు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతలను స్వీకరించారు. అనంతరం ప్రతి కార్యకర్త సైనికునీలా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వం ఆపద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా మోసం చేశారు అని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామాల వారిగా , వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని, కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్త కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జమ్మలమడుగు కి చెందిన స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు రామ సుబ్బారెడ్డి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నీ కలిసి ప్రస్తుత రాజకీయ పరిణామాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



కలికిరి, అక్టోబరు 15, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో జరుగుతున్న రీ సర్వేని అధికారులు పకడ్బ దీగా నిర్వహించాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె.రవిచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం రీ సర్వేని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వీఆర్వోలు, సర్వేయర్లు టీంలుగా ఏర్పడి రైతుల భూముల వద్దకు వెళ్లి రైతుల సమక్షంలోనే భూములను రీ సర్వే నిర్వహించాలన్నారు. రీ సర్వేలో ఎక్కడా తప్పులు రాకుండా చూడాలన్నారు. గత 10 రోజులుగా మర్రికుంటపల్లె పంచాయతీలో రీ సర్వే నిర్వహించి బుధవారం నాటికి 780 ఎకరాలు అధికారులు రీ సర్వే నిర్వహించడం జరిగింది. మర్రికుంటపల్లె పంచాయతీలో 5వేల ఎకరాలు రైతులకు సంబంధించిన భూములు, ప్రభుత్వ భూములు రీ సర్వే నిర్వహించాల్సి ఉంది. రీ సర్వేని వేగవంతం చేయాలని కలికిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డిని కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్పను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ



ప్రొద్దుటూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో ఐదు కోట్ల రూపాయలతో ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మైదుకూరు రోడ్డు లోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు మురుగు నీరు నిలిచిపోయి వర్షం కురిసినప్పుడల్లా జలపాతంలా మారుతున్న నేపథ్యంలో మంగళవారం ప్రొద్దుటూరు కు వచ్చిన జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తో కలిసి స్వయంగా పరిస్థితిని పరిశీలించారు తదనంతరం వెంటనే డి ఎం ఎఫ్ నిధుల నుంచి 5 కోట్ల రూపాయలు మంజూరు చేశారు దీంతో హనుమాన్ జంక్షన్ నుంచి ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ఉన్న వాసవి వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ డివైడర్ల నిర్మాణం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల స్తంభాల మార్పు కల్వర్టర్ల విస్తరణ నిర్మాణ పనుల ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బైపాస్ రోడ్డు పొట్టిపాడు రోడ్డు కొర్రపాడు రోడ్డు విస్తరణలో కోసం ఆర్ అండ్ బి శాఖకు సుమారు 30 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెప్పారు దీంతో పనులను ప్రారంభించి మూడు నాలుగు నెలల్లో పనులను పూర్తి చేసి ప్రొద్దుటూరును అభివృద్ధి పథంలో పయనించేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ రామాంజనేయులు కొత్తపల్లె సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తోటా మహేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు నంద్యాల హరినాధ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఇస్మాయిల్ సాబీర్ హుస్సేన్ నంగునూరు పల్లె గుర్రప్ప నాగేష్ ఎంపిటిసి సౌభాగ్యమ్మ సాంబశివుడు విద్యుత్ ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు

## ఆరోగ్యమే మహాభాగ్యం

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అని మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం(గ్లోబల్ హ్యాండ్ వాష్ డే) సందర్భంగా మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థి, విద్యార్థినులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.పై కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి రోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధి కారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చు అని,తినడానికి ముందు,బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదని విద్యార్థులకు సూచించారు. అరచేతులు శుభ్రంగానే ఉన్నట్లు కనిపించినా కోట్లానుకోట్ల సూక్ష్మజీవులు ఉన్నాయనే విషయాన్ని ఊహించలేమన్నారు.నీళ్లతో చేతులు కడుక్కున్నా అవి పోవని సబ్బుతో కానీ,హ్యాండ్ వాష్ ద్రావకంతో కానీ చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు.ప్రతిరోజూ భోజనం చేయడానికి ముందు, మల విసర్జనకు వెళ్లొచ్చిన తర్వాత ఇలా చేతుల్ని శుభ్రపర్చుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యాల బారి నుంచి రక్షణ పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ స్వామి రెడ్డి, రాధకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు,గురవయ్య, అన్న పూర్ణ,శివ ప్రసాద్ రెడ్డి, విజయలక్ష్మి,ఓబులేసు,పీఈటి పుష్పలత తో సహా ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలి

మైదుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో సన్మానం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఇలియాస్ అహమ్మద్, ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తిలో నిక్కచ్చిగా ఉంటూ విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల పురోభివృద్ధికి తోడ్పడాన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు కె.ఆనందరావు,మూడే సురేంద్రనాయక్, కె.సి స్వర్ణలత, మాధవీలత, రాజేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు టి.ఓబులారెడ్డి, ఎస్. వెంకటేష్, ఎ.శ్రీనివాసులు, పద్మజ, నీరజ, రమాదేవి, లక్ష్మి నారాయణమ్మ, సునీత, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్‌కోడ్‌తో కల్తీ మద్యాన్ని గుర్తించండి

ముద్దనూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



కల్తీ మద్యాన్ని గుర్తించడానికి ఎక్సైజ్ సురక్ష ఆప్‌ను ప్రవేశపెట్టిందని బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయావరణలో మద్యం దుకాణ యజమానులకు సమావేశం నిర్వహించినట్లు ఎక్సేంజ్ సీఐ విన్నీలత తెలిపారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని క్యూఆర్ కోడ్ ద్వారా నకిలీ మద్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించవచ్చున్నారు. దుకాణదారులు విక్రయించే ముందు తప్పకుండా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసిన అనంతరం విక్రయించాలని సూచించారు. అక్రమ మద్యం, నాటు సారాయి ఎవరైనా విక్రయిస్తున్న, గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న అటువంటి సమాచారాన్ని ఎక్సైజ్ సీఐ 9440902604 కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలలో గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ఎక్సైజ్ డివిజన్ పరిధిలోనీ ముద్దనూరు, కొండాపురం, తొండూరు, సింహాద్రిపురం మండలాల మద్యం దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## నిరాహారదీక్ష విరమణ

కాశినాయన అక్టోబర్ 15 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాయనపల్లె, ఆకుల నారాయణపల్లె అక్కింగుండ్ల రెవెన్యూ గ్రామాల పరిధిలోని పేద ప్రజలు భూమికోసం దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారి జాబితా సిద్ధం చేస్తామని నిరాహార దీక్షను తాసిల్దార్ విరమింపం చేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సావిశెట్టిపల్లె కొట్టాల ఆకుల నారాయణ పల్లె నాయన పల్లె వరికుంట్ల తదితర గ్రామాల భూమిలేని పేద ప్రజలు మూడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో పేదలు సాగు చేస్తున్నభూములకు అడంగల్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి అన్వేష జిల్లా కమిటీ సభ్యులు వెంబడి పోలయ్య వీరయ్య మండల అధ్యక్షులు వరికుంట్ల బాబు రాజశేఖర్ దాస్ కిరణ్ బాలుడు వీరితోపాటు రిలే దీక్షల్లో వరికుంట్ల ఆకుల నారాయణపల్లె సావిశెట్టి పల్లె కేఎన్ కొట్టాలా ఇటుకలపాడు మిద్దెల నాయనపల్లె గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం చేయండి

కాశినాయన అక్టోబర్ 15 ప్రభాతవార్త:




జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని ఆ సంస్థ మండల కార్యదర్శి జీ.వి . చంద్రశేఖర్ ఆచారి పిలుపునిచ్చారు. బుధవారం నరసాపురం మోడల్ స్కూల్ నందు కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య మేడం ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి జి.వి. చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ జేవీవీ ఆధ్వర్యంలో అక్టోబర్ బర్ 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ 1న మండల స్థాయిలో, నవంబర్ 23న జిల్లాస్థాయిలో పరీక్షలు ఉంటాయన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ ఈ పరీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం బాలిరెడ్డి, చంద్ర, జానకి దేవి, సుస్మిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్త్రీశక్తి భవనంలో సమావేశం

రామసముద్రం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో బుధవారం ఏపీఎం సాంబశివ ఆధ్వర్యంలో మండల విఓలకు, ఈసీలకు రివ్యూ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఉన్నతి ఏపిఎం రమేష్, ఎంపీడీవో లతీఫ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మన డబ్బు మన లెక్కలపై వివోలకు, ఈసీలకు అవగాహన కల్పించారు. ఉన్నతి రుణాలు ఎస్టి, ఎస్సి కులాలకు సంబంధించిన గ్రూపు సభ్యులు ఎలా తీసుకోవాలి, ఎలా వాడుకోవాలనే దానిపై క్లుప్తంగా వివరణ కల్పించారు. అదేవిధంగా జీఎస్టీ తగ్గింపు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాంబశివ, ఎల్ సి గంగాధర,సిసిలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, వివో లు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టిపై సంఘమిత్రాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## మహిళలు స్వయం ఉపాధి బాటలు వేసుకోవాలి

మైదుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి బుధవారం మైదుకూరు పట్టణంలో సొసైటీ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శక్తి సదన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. మహిళలకు టైలరింగ్ తోపాటు అల్లికలు, ఎంబ్రాయిడింగ్ లో ఇస్తున్న శిక్షణను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. శిక్షణలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని ఈసందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు సూచించారు.



## శుభ్రతపై విద్యార్థులకు అవగాహన

సిద్ధవటం అక్టోబర్ 15 ప్రభాతవార్త



విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేటలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం 1 నుండి 5 వ తరగతి విద్యార్థులకు శుభ్రత, పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మి నరసమ్మ బుధవారం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థినిలు మలవిసర్జన అనంతరం హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలని ఆరోగ్య వంతులుగా ఉండేందుకు ఆకుకూరలు, పాలు, గుడ్లు తప్పనిసరి అని ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, అంజనమ్మ, శారద, ఉపాధ్యాయులు, పి శ్రీధర్, మనోరమ, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రైతులు వ్యవసాయంలో కీలకపాత్ర

తంబళ్లపల్లె అక్టోబర్ 15 ప్రభాతవార్త ః



నేటి ఆధునిక వ్యవసాయ రంగంలో సైతం మహిళలు వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఫోర్డు డైరెక్టర్ లలితమ్మ కితాబునిచ్చారు. బుధవారం మండలంలోని గుండ్లపల్లి లో మహిళా రైతుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో పురుషుల పాత్ర తగ్గినా మహిళా రైతులు నాట్లు వేయడం, కలుపు తీయడం, నూర్పిడి నుంచి ప్రతి పనిలో మహిళా రైతులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. నేడు మహిళా రైతులు సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుండి ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించి సేంద్రియ ఎరువుల తో పంటలు పండించి పర్యావరణ పరిరక్షణ సాధించాలన్నారు. అనంతరం బీడు భూముల రైతులకు ఉలవలు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ ప్రతినిధులు రమణ, సంపూర్ణ, హేమంత్, నరసింహులు, అనిత, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున, మహిళా రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి మోసంచేసిన మోడీ గోబ్యాక్

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాష్ట్రాభివృద్ధికి ద్రోహం చేసిన ప్రధాని మోడీ గోబ్యాక్ అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ జిఎస్‌టి సుంకాల తగ్గింపు ఘనకార్యంగా చెప్పుకొంటూ కర్నూల్ పర్యటనకు వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలల కాలంలో ప్రధాని నాలుగు పర్యాయాలు రాష్ట్రానికి వచ్చారని ఉపన్యాసం తప్పా ప్రజలకు మేలు చేసే పని ఒక్కటి కూడా లేదంటూ ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా రాయలసీమ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీలు, కడప ఉక్కుపరిశ్రమ నిర్మాణానికి పూనుకోకపోగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అమలు చేస్తున్నారని విమర్శించారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల రాష్ట్ర ఖజానాకు 9వేల కోట్లు రుపాయలు లోటు వచ్చిందన్న సిఎం, డిప్యూటీసిఎంలు ఆలోటు పూడ్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి

మదనపల్లె, అక్టోబర్ 15 ప్రభాతవార్త :




నివాళులర్పిస్తున్న దృశ్యం

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో బుధవారం మాజీ రాష్ట్రపతి దివంగత నేత డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలాం 94వ జయంతి వేడుకలు జరిపారు. చైతన్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్‌పి. ఆనంద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశాభివృద్ధికి అబ్దుల్‌కలాం చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితారాణి, డాక్టర్ జివిఎస్.బాబు, డాక్టర్ రూపేష్, చైతన్య స్వచ్ఛందసంస్థ బోర్డుఆఫ్ డైరెక్టర్స్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉద్యోగాల కల్పనలో దిట్ట

రామసముద్రం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో ఓ సాఫ్ట్‌వేర్ కుమార్‌నాయుడు బెంగుళూరులో పేద విద్యార్థులకు ఉద్యోగాల కల్పనలో దిట్టని పలువురు అభినందిస్తున్నారు. రామసముద్రం మండంలోని అరికెల గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో సాఫ్ట్‌వేర్ కుమార్ నాయుడు సతీమణి పావని, కుటుంబసభ్యులచే ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజున అభిషేకాలు, అర్చనలు విధిగా నిర్వహిస్తామన్నారు. ఈ ఆలయానికి స్వామిదర్శనార్థం పలు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తారని తెలిపారు.

## శ్రీనిధి రుణాల పంపిణీతో పాటు చెల్లింపులు జరగాలి

తంబళ్లపల్లె అక్టోబర్ 15 ప్రభాతవార్త ః



నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఐకెపి ద్వారా మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు సకాలంలో చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని శ్రీనిధి ఏజీఎం సంతోష్ కుమార్ సూచించారు. బుధవారం తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో ఏటీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు చేయూతనివ్వడానికి శ్రీనిధి వారి ఆర్థిక అవసరాలకు ఎలాంటి హామీ లేకుండా రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. వీటి చెల్లింపుల్లో సైతం మహిళా సంఘాలు సకాలంలో చెల్లించడానికి ఐకెపి సంఘ మిత్రలు, వివో సభ్యులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం మండలాల వారీగా శ్రీనిధి ద్వారా ఇచ్చిన రుణాలు, చెల్లించాల్సిన బకాయిలపై సి.సి లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేనేజర్ అమరావతి,సి.సిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## గూగుల్ రావడం కూటమి పనితీరుకు నిదర్శనం

సిద్ధవటం అక్టోబర్ 15 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం గూగుల్ మధ్య కీలక ఒప్పందం ఏర్పాటు చేసుకొని విశాఖలో గూగుల్ అతి భారీ ఏఐ హబ్ ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటంలో ఆయన స్వగృహంలో బుధవారం మాట్లాడుతూ ఏపీకి గూగుల్ రావడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని గూగుల్‌లో చేసుకోబోతున్న ఎంవోయూ చారిత్రాత్మకమని పెట్టుబడుల పరంగా రాష్ట్ర చరిత్రలోనే ఇంకా చెప్పాలంటే భారతదేశంలోనే సరికొత్త అధ్యాయం మొదలైందన్నారు. కూటమి ప్రభుత్వం ఒక యజ్ఞం లా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య అతికారి చిన్న వెంకటయ్య ఉప సర్పంచ్ హిదాయతుల్లా మైనార్టీ నాయకులు గౌస్ బాషా మహబూబాషా పసుపులేటి గంగయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు



## చిన్నారిమృతిపై సమగ్ర విచారణ జరిపిస్తాం

గాలివీడు, అక్టోబర్ 14(ప్రభాతవార్త):



చిన్నారి గోపిక(14) మృతిపై సమగ్ర విచారణ జరిపించి వారి కుటుంబానికి న్యాయం చేస్తామని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం చిన్నారి గోపిక మృతిచెందిన విషయాన్ని తెలుసుకుని పూలికుంట పంచాయతీ గుంటికాడపల్లెకు వచ్చి వారి కుటుంబసభ్యులైన సుదర్శన్‌రెడ్డిని, నాగేశ్వర్‌రెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి గోపిక మృతికి కారకులైన వారందరిపైన సమగ్ర విచారణ జరిపించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రేమ పేరుతో ముక్కుపచ్చల్లారని పసిబిడ్డలను వెంటాడి వేధించి మృతికి కారణమైన వారికి తగిన శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మండల టీడీపీ నాయకుడు కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు కొండారెడ్డి, నాగేశ్వరరావు, సాయిప్రసాద్‌రెడ్డి, బాబురెడ్డి, నూలివీడు, గాలివీడు సొసైటీ అధ్యక్షులు ప్రబాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్లను అరికట్టాలి

గాలివీడు, అక్టోబర్ 14(ప్రభాతవార్త):



విద్యార్థుల హాజరుపై దృష్టి పెట్టి డ్రాపౌట్లను అరికట్టాలని సమగ్ర శిక్ష ప్రత్యామ్నాయ స్కూల్ కోఆర్డినేటర్ ఉలవల వెంకట్రామయ్య ఉపాధ్యాయులకు, ప్రధానోపాద్యాయులకు సూచించారు. బుధవారం మండలంలని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థుల హాజరు రిజిస్టర్లు పరిశీలించి దీర్ఘకాలంగా గైర్హాజరైన, తరచుగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించారు. తదుపరి ఆయన ఎఫ్ఏ-2 పరీక్షల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైర్హాజరు విద్యార్థులకు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి వంద శాతం హాజరు సాధించాలి గైర్హాజరు విద్యార్థుల కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి తల్లిదండ్రుల ద్వారా విద్యార్థి తిరిగి పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీనివాసులు, నాగరాజు, ప్రధానోపాధ్యాయులు జాఫర్‌బాషా, కృష్ణనాయక్, రమణారెడ్డి, వెంకటయ్య, సీఆర్‌పీలు సాంబశివ, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఉల్లి రైతుకు ఉరే శరణ్యం

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు వ్యవహరించే తీరు ఉల్లి రైతులకు ఉరే శరణ్యం లా ఉందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉల్లి పంట సాగు చేయాలంటే స్వంత భూమి వున్న రైతుకు ఎకరాకు దాదాపు 90 వేలు, కౌలు రైతుకైతే అదే ఎకరాకు 1,10,000 రూపాయల వ్యయం అవుతుందని, ఎకరాకు 40 నుండి 50 క్వింటాళ్ల దిగుబడి లభిస్తుందని, గత ప్రభుత్వంలో 1800 2500 వరకు ఉల్లి కి ధర పలికెదని, కానీ నేడు అంత కష్టపడి పండించినా రైతుకు గిట్టుబాటు ధర లేక తక్కువ ధరకు అమ్ముకోలేక ప్రక్క రాష్ట్రాలకు వెళ్లినా సరైన ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ప్రభుత్వం మొదట ఉల్లి అధికంగా పండించే కర్నూలు జిల్లా రైతాంగానికి క్వింటాకు 1200 అందిస్తామని తెలిపి, తిరిగి ప్రభుత్వానికి నష్టమని పేర్కొంటూ హెక్టారుకు 50వేలు ఇస్తామని ప్రకటించారని, కర్నూలు తో పాటు కడప జిల్లాలో కూడా ఉల్లి ని పండిస్తారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు ప్రభుత్వం హెక్టారుకు లక్ష రూపాయల సహాయం చేయాలని, ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని తరుణంలో త్వరలో కడప కలెక్టరేట్ ఎదుట 48 గంటల నిరాహార దీక్ష, అప్పటికి స్పందించని తరుణంలో బిక్షాటన చేసి మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ద్వారా జిల్లా రైతాంగానికి తామే సహాయం చేస్తామని వివరించారు.

## నష్టాలను ప్రజలకు వివరించాలి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త




పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం తన నివాసంలో పట్టణానికి చెందిన 41 వార్డుల కౌన్సిలర్లు మరియు ఇంచార్జ్ లతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను వ్యతిరేకస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేస్తే, పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత విద్యకు దూరం అవుతారన్న విషయాన్ని ప్రతీ ఇంటికీ తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం కోటి సంతకాల సేకరణకు సంబంధించిన బుక్లెట్లను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ ఖాజా మొహిద్దీన్, ప్రొద్దుటూరు వై.యస్.ఆర్.సి.పి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజంపేట, అక్టోబర్15 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలోని 33/11 కేవీ మన్నూరు ఫీడర్ లో చెట్లు కొట్టే కార్యక్రమంతో పాటు మరమ్మత్తులు చేపట్టనున్న కారణంగా మన్నూరు, ఎర్రబల్లి, సాయి నగర్, రాజు నగర్, మన్నూరు బైపాస్ పరిసర ప్రాంతాలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకువిద్యుత్ విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఏపీఎస్ పిడిసి ఎల్ నార్త్ సెక్షన్ ఏఈ వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## సమస్యాత్మక అటవీ ప్రదేశాలలో తనిఖీలు

సిద్ధవటం అక్టోబర్15 ప్రభాతవార్త



ప్రతినెల రాష్ట్రంలో అనుమానిత అటవీ ప్రాంతాలలో తనిఖీలు చేపడతామని విజిలెన్స్ డీఎఫ్ఓ ధర్మదీక్షిక్ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కొన్ని సమస్యాత్మక ప్రదేశాలలో తనిఖీలు చేపట్టామని కొండూరు ఫారెస్ట్ బీట్ పరిధిలో కూమింగ్ నిర్వహించామని తెలిపారు అటవీ సంపద కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని ప్రపంచంలోనే అత్యంత విలువైన ఖరీదు కొండ సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని కొన్ని అనుమానిత ప్రదేశాలలో నిఘా వేసి ఉంచామని తెలిపారు విజిలెన్స్ ఎఫ్ఆర్ఓ శంకరయ్య, వెంకటేశ్వర్లు ఎఫ్ ఎస్ ఓ, సురేంద్రబాబు ఎఫ్ బి ఓ విజిలెన్స్, అటివి క్షేత్ర అధికారి కళావతి డిఆర్ఓ ఓబులేసు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకోండి.




కడప, అక్టోబర్ 15, ప్రభాతవార్త

భారత రత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంని నేటి విద్యార్థులు ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకోవలసిన అవసరం ఉందని కందుల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. కే.ఎల్ .ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 24 గంటల హ్యాకాథాన్ ప్రారంభించి మాట్లాడుతూ అబ్దుల్ కలాం లాంటి మహనీయుడు పుట్టిన రోజును జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం సంతోషం గా ఉందని.ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి అని తెలిపారు. ఆయన కనిపెట్టిన అగ్ని క్షిపణి మన దేశాన్ని శత్రు దుర్భేద్యం చేసిందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రత్నమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిదామరాజు సాయి సతీష్ మాట్లాడుతూ ఒక వస్తువు విలువ, ఉన్న ప్రాంతాన్ని బట్టి మారుతుందని తెలిపారు. ఒక సీసాలో నీళ్ళు ఉన్నపుడు విలువ, దానిలో బంగారు పూత వున్నపుడు ఒక లాగ విలువ మారినట్టే మన మెదడు కూడా జ్ఞానం ఉన్న మెదడు, లేని మెదడు లాగ ఉంటుందని తెలిపారు. ఈ హ్యాకాతన్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆశించారు. కేఎస్ఆర్ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ డా. టి. నాగేశ్వర్ ప్రసాద్ పాల్గొంటున్న విద్యార్థినులకు కలాం ఆదర్శం అని ఆయన గొప్పతనాన్ని శ్లాఘించారు. కార్యక్రమం రేపు ఉదయం 10 గంటలకు నిర్విరామంగా కొనసాగి ముగుస్తుందని సమన్వయ కర్తలు డా. లక్ష్మి నారాయణ, సుధాకర్ తెలిపారు.

## ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు



కడప, అక్టోబర్ 15, ప్రభాతవార్త

అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు, ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్. భారతదేశ మాజీ రాష్ట్రపతి డా. ఏపీజె అబ్దుల్ కలామ్ 95వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు, ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో కడప నగరంలో ఉన్న బాసట చిల్డ్రన్స్ హోమ్ లో విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ ఇవ్వడం జరిగింది.ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, క్యాలిగ్రఫీ పుస్తకాలు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా తౌహిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశ భక్తుడు అబ్దుల్ కలామ్‌ని అన్నారు. అబ్దుల్ కలామ్ మన మధ్య లేకపోవడం చాల బాధాకరమైన విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలామ్ సేవా సమితి సభ్యులు ఫారుక్, ఆర్డిఎస్ ఫౌండర్ జోసెఫ్, ఎస్ఆర్పి ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రదీప్,శరన్ కుమార్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

బద్వేలు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



లింగ నిర్ధారణ చేయించడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేట్ అధికారి బి వెంగయ్య అన్నారు. మండలంలోని అనంతరాజపురంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్లో మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం గ్లోబల్ హ్యాండ్ వాష్ డేసిఆర్‌పి అవగాహన కార్యక్రమం జరిగింది. వ్యక్తి స్పృహ కోల్పోతే ఏ విధంగా రక్షించాలో సిహెచ్ఓ శిరీష డెమోన్స్ట్రేషన్ చేసి చూపించడం జరిగింది. ఈ వృత్తిని అంకితభావంతో పని చేస్తామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్ధన్ రావు, శ్రీ రామయ్యలు మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. లార్వాను నిరోధించడం వలన దోమను అరికట్ట వచ్చున్నారు. ప్రతిరోజు లార్వా పై ఇంటింటి సర్వే చేస్తున్నామన్నారు. వారికి శుభ్రతపై అవగాహన కల్పిస్తూ జ్వరాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అబెట్, బ్లీచింగ్ చల్లిస్తూ నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామన్నారు పాఠశాలలో విద్యార్థులకు పెట్టే భోజనాలను పరిశీలించి శుభ్రత పై సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ్మోహన్, మోనిక లక్ష్మీ నారాయణమ్మ ,ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్15 ప్రభాతవార్త:



గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ అధికారులు , సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడులు పాటించారు. గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా బుధవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ని అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రపరచుకొను విషయమై పిల్లలకు అవగాహనా కార్యక్రమంలో పోరు మామిళ్ళ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మాట్లాడుతూ చేతులు శుభ్రపరచడం ద్వారా అన్ని వ్యాధులకు దూరంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.సి.ఓబులేసు, సచివాలయం3 సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డే అవగాహన సదస్సు

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్15 ప్రభాతవార్త:

గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా పోరుమామిళ్లలోని మదర్ థెరెసా ఫౌండేషన్ , బ్లెస్సి బ్రయాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ స్కూల్, ఉర్దూ పాఠశాల, ఓ ఎల్ ఎఫ్ బాలికోన్నత పాఠశాల యందు ఒక్కో పాఠశాలకు 40 బాటిల్స్ హ్యాండ్ వాష్ అందజేశారు. పోరుమామిళ్ల సెంటర్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బాటసారులకు బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, ప్రజ్వల రెడ్డి, మండల ఎంపీపీ సి భాష, తులసి సురేష్ బాబు, పోరుమామిళ్ల వార్డ్ మెంబర్ మణి, కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి, వి విధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ పాల్గొన్నారు.



